క్లుప్తంగా

డయాలసిస్ సేవలు ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం నుంచి డయాలసిస్ సేవలను ప్రారంభించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్ తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే జాజాల సురేందర్ డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో సిబ్బంది సందీప్‌రెడ్డి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

చోరీలపై నిఘా పెంచాలి



ఎల్లారెడ్డి: ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర చోరీలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఏఎస్పీ అనోన్య సిబ్బందికి సూచించారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన తనిఖీ చేసి రికార్డులు, స్టేషన్‌లో ఉన్న సీసీ కెమెరాల పరితీరును పరిశీలించారు. నేరాలు అదుపులో ఉండడం పట్ల ఎస్సై గణేష్‌ను అభినందించారు.

మత్తు పదార్థాలతో అనర్థం

రాజంపేట: మండలంలోని షేర్ శంకర్‌తండా, నడిమితండా, ఎల్లాపూర్ తండాలలో సోమవారం ఎక్సైజ్ అధికారులు తనఖీలు చేశారు. నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాలను తీసుకోవటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం గుండారం, కొండాపూర్‌లోని కల్లు దుకాణాల్లో నమూనాలను సేకరించారు. తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ పోతిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మోహిన్‌ఖాన్, కానిస్టేబుళ్లు జీవన్, సాగర్, శరత్‌కుమార్ పాల్గొన్నారు.

విహార యాత్రకు విద్యార్థులు



సదాశివనగర్: మండలంలోని పద్మాజీవాడి చౌరస్తా వద్ద గల శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు సోమవారం విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు. నిజామాబాద్ జిల్లాలోని నర్సింగ్‌పల్లిలో ఉన్న వేంకటేశ్వరస్వామి, సారంగపూర్ హన్మాన్ మందిరాలను దర్శించుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ తెలిపారు.

బీమాపై అవగాహన



రాజంపేట: తపాల శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ రకాల బీమా గురించి మండల కేంద్రంలో సోమవారం కామారెడ్డి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం కల్పించారు. రూరల్ పోస్టల్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ గురించి వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ లభిస్తుందని తెలిపారు. రాజంపేట ఎస్‌పీఎం భిక్షపతి, వెంకట్, బీపీఎంలు పాల్గొన్నారు.

కరాటేలో బ్లాక్ బెల్ట్



లింగంపేట: మండలంలోని లింగంపల్లి(ఖుర్దు) గ్రామానికి చెందిన మూడవ తరగతి విద్యార్థి అక్బరుద్దీన్ కరాటేలో బ్లాక్ బెల్టు సాధించినట్లు మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ తెలిపారు. కామారెడ్డిలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ప్రథమ బహుమతి లభించినట్లు పేర్కొన్నారు. సందర్భంగా సర్పంచ్ బండి రాజయ్య, గ్రామ పెద్దలు చిన్నారిని అభినందించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నాగిరెడ్డిపేట: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట సోమవారం సెర్ప్ ఉద్యోగులు, మహిళా సంఘ సభ్యులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సెర్ప్ ఉద్యోగులకు పే స్కేలు అమలు చేయడంతోపాటు మండలంలోని మహిళా సంఘ సభ్యులకు రూ. 1.85 కోట్లు వడ్డీ రాయితీ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, డీపీఎం సుధాకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుగంధ, ఏపీఎం జగదీశ్ పాల్గొన్నారు.

కేంద్ర విధానాలతో నష్టం

కామారెడ్డి టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరి స్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహా య కార్యదర్శి శోభన్ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ విధానాలు దేశానికి నష్టదాయకం అన్నారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో తలపెట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలి

- కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- నిరుద్యోగులకు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ నేతల నిరసన దీక్ష



ఎల్లారెడ్డిలో దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులు



కామారెడ్డిలో దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులు

కామారెడ్డి టౌన్: టీఎస్‌పీఎస్సీని తక్షణమే ప్రక్షాళన చేయాలని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీ విషయంలో కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ నేతలు నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్న వివాదానికి కారణమైతే దళితుడైన ఉప ముఖ్యమంత్రి రాజయ్యను బర్తరఫ్ చేశారని, 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన వారిపై ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రశ్న పత్రాల లీకేజీల విషయంలో మంత్రి కేటీఆర్ మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. ఏళ్ల తరబడి కుటుంబానికి దూరంగా ఉండి ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి పరీక్ష రాస్తే మంత్రి కేటీఆర్ మాత్రం సింపుల్‌గా పరీక్ష రద్దు చేస్తున్నామని, మరో సారి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొనడం సిగ్గుచేటన్నారు. పరీక్ష రాసిన ప్రతి నిరుద్యోగికి రూ. లక్ష చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తేలు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, మోటూరి శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్, రవి, నాయకులు విపుల్, సురేష్, వెంకట్ రెడ్డి, గంగారెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి: బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నాయకులు స్థానిక గాంధీచౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయడంతో పాటు పేపర్ లీకేజీతో నష్ట పోయిన నిరుద్యోగులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, దేవేందర్, సతీష్, రాజేష్, ప్రశాంత్‌గౌడ్, విద్యాసాగర్, మల్లేష్ పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన దీక్షలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్ మాట్లాడుతూ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తు సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు. నాయకులు కోనాల గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, చీదరి సాయిలు, లక్ష్మణ్, శ్రీకాంత్,గోపాల్, సాయికిరణ్, హన్మండ్లు, సుధాకర్ గౌడ్, వినోద్, దత్తు పాల్గొన్నారు.

లాభాలు వచ్చే పంటల సాగుపై దృష్టి



విత్తనాలను అందజేస్తున్న అంజిరెడ్డి

బాన్సువాడ రూరల్: భూముల స్వభావానికి అనుగుణంగా రైతులు పంటలు సాగుచేసి అధికలాభాలు పొందాలని రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి సూచించారు. సోమవారం కాద్లాపూర్ గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుశిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాణిజ్య పంటలతో పాటు అధిక దిగుబడులు, లాభాలు వచ్చే పంటల సాగుపై దృష్టిసారించాలని రైతులకు సూచించారు. గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు 5 కిలోల చొప్పున 100శాతం సబ్సీడీపై రూ.428 విలువ చేసే మినుము విత్తనాలను సరఫరా చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, రైతుబంధు మండల అధ్యక్షుడు సంగ్రాంనాయక్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఏడీఏ వినయ్‌కుమార్, ఏవో సుధాకర్, ఏఈవో కొండ మీన తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం పాట వాయిదా



పిట్లం: మండల కేంద్రమైన పిట్లం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జొన్న విజయరెడ్డి అధ్యక్షతన సోమవారం తై బజార్ వేలం పాట నిర్వహించారు. సరైన ధర రాకపోవడంతో వాయిదా వేసి తిరిగి 25న నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బ్రహ్మం, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో సోమవారం సర్పంచ్ హంజీ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన తైబజార్ వేలం పాటలో తుమ్మ శ్రీనివాస్ అనే వ్యక్తి రూ. 5 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వానా బేగం, ఉప సర్పంచ్ కిషన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం



మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి

గాంధారి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేసిన ప్రజలందరికీ కాంగ్రెస్ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ సుభాష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. నాయకులు లైన్ రమేష్, మధార్, కెంకట్రామ్ రెడ్డి, సంగెం రాజు, శ్రీనివాస్, మోహన్ నాయక్, మిట్యా నాయక్, శేఖర్, జశ్వంత్ గౌడ్ పాల్గొన్నారు.

పంట నష్టంపై నివేదిక ఇస్తాం..



సదాశివనగర్‌లో పంటను పరిశీలిస్తున్న భాగ్యలక్ష్మి

గాంధారి: అకాల వర్షాల కారణంగా మండలంలో 781 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె మండల పరిధిలోని మాతుసంగెం, పేట్‌సంగెం గ్రామాల్లో ఆమెతో పాటు ఏవో నరేష్, ఏఈవో షోయబ్ అహ్మద్ దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.

సదాశివనగర్ మండలంలో..

వర్షం వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని వెల్లడించారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి ప్రజాపతి, ఏఈవో కవిత, శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

రుణాల వసూలుపై ప్రత్యేక దృష్టి



సదాశివనగర్: రుణాల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు విండో చైర్మన్ ప్రభాకర్ రావు వెల్లడించారు. సోమవారం మండలంలోని ఉత్తునూర్ సింగిల్ విండో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్టీ రుణాలు రూ. 1.61 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మోతె సాయవ్వ రాములు, ఎంపీటీసీ రాంచందర్ రావు, విండో సీఈవో సహీం, విండో వైస్ చైర్మన్ పీర్‌సింగ్, సిబ్బంది శివాజి రావు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు తగదు



ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీబీపేట: బీఆర్ఎస్ యువజన నాయకులు స్థాయిని మించి కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి షబ్బీర్ అలీ హయాంలోనే కామారెడ్డి అభివృద్ధి చెందిందని, అలాంటి వ్యక్తిపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

మహిళల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు



నాగిరెడ్డిపేట: మహిళలు అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి సూచించారు. ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. డీపీఎం సుధాకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుగంధ, ఏపీఎం జగదీశ్ పాల్గొన్నారు.

పే స్కేల్ అమలు చేయాలి



కామారెడ్డి రూరల్: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సోమవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే పే స్కేలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో దామోదర్, రాము, వాసంతి, సంతోష్ రెడ్డి, లావణ్య, నాగమణి, కళ్యాణ్, శ్రీనివాస్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

తడిపొడి సాగుతో ప్రయోజనం

భిక్కనూరు: మండలంలోని మోటాట్‌పల్లి గ్రామంలో తడి పొడి విధానంలో వరి పంట సాగుపై పద్మపాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే పంటలపై దృష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో పద్మపాణి సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ రజిత, గ్రామ కో ఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



అబద్దాలతో పీసీసీ చీఫ్ కాలయాపన



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

ఎల్లారెడ్డి: పీసీసీ అధ్యక్షుడు అబద్దాలతో కాలయాపన చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్‌పై రేవంత్‌రెడ్డి విడుదల చేసిన చార్జిషీట్‌లో వెల్లడించిన విషయాలన్నీ పచ్చి అబద్దాలని ధ్వజమెత్తారు. ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీలో కమీషన్లు తీసుకుని నిధులను మంజూరు చేశారని ఆయన ఆరోపించడం సిగ్గు చేటు అన్నారు. మార్కెట్ కమిటీలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేశామే తప్ప ఎలాంటి నిధులు అందలేదన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కాశి నారాయణ, జెడ్పీటీసీ ఉషా గౌడ్, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మెన్ నర్సింలు పాల్గొన్నారు.

టేకేదార్‌ల సమస్యలపై పోరాటాలకు సిద్ధం



మాట్లాడుతున్న ఎస్‌వీ రమ

దోమకొండ: బీడీ టేకేదార్‌ల సమస్యలపై దీర్ఘకాలిక పోరాటాలకు సీఐటీయూ తరపున సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ రమ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉమ్మడి దోమకొండ, మాచారెడ్డి, భిక్కనూరు మండలాలకు చెందిన బీడీ టేకేదార్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టేకేదార్‌ల సమస్యలను పరిష్కరించడంలో బీడీ కంపెనీల యజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగారపు ఏల్లయ్య, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రతినిధులు శ్రీనివాస్, శంకర్, దశరత్, శ్రీనివాస్, నరేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

కురుమ చైతన్య సమితి జిల్లా కమిటీ ఎన్నిక



కురుమ చైతన్య సమితి కార్యవర్గ సభ్యులు

కామారెడ్డి రూరల్/ కామారెడ్డి టౌన్: కురుమ యువ చైతన్య సమితి జిల్లా కమిటీని సోమవారం స్థానిక అర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా మాజీ అధ్యక్షుడు చెట్కూరి రజినీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మామిడి సంజీవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా చిన్న ర్యావ శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పెద్దోళ్ల మహేష్, అంబళ్ల సాయినిఖిల్, జిల్లా ఉపాధ్యక్షులుగా గణేష్, ఎర్రోళ్ల స్వామి, పుల్ల గంగాధర్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా కోడూరి దావిద్, మర్కంటి మల్లయ్య, ప్రచార కార్యదర్శిగా వెంకాయల రవికుమార్, కో ఆర్డినేటర్లుగా చెట్కూరి ప్రణీత్, చిట్టిపు మాణిక్యం, లీగల్ అడ్వయిజర్‌గా చెట్కూరి గంగరాజం, కార్యదర్శులుగా నార్ల మల్లేష్, కందూరి రాకేష్, విఠల్, సలహాదారులుగా మునిగెపల్లి సంగయ్య, మనిగిరి నాగరాజు, ఎంకంపల్లి దేవయ్యను ఎన్నుకున్నారు.

కల్లు గీత వృత్తి రక్షణకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న గౌడ జన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు నర్సాగౌడ్

కామారెడ్డి క్రైం: కల్లు గీత వృత్తి రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. సమితి జిల్లా కమిటీ సమావేశాన్ని స్థానిక గుమస్తా కాలనీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గౌడ కులస్తులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. గౌడ కులస్తులకు గీత కార్మిక బంధు అమలు చేయాలని, గీత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కల్లుగీత వృత్తిని పరిశ్రమగా గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు కొండగోని రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కోడూరి సాయాగౌడ్, నాయకులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, ఆకుల లింబాగౌడ్, నరేష్ గౌడ్ ఇందూరి సతీష్ గౌడ్, రామాయంపేట తిరుపతి గౌడ్, పోశాగౌడ్, వెంకట్ రాజంగౌడ్, మిద్దె నవీన్ గౌడ్, చన్నంగారి బాలారాజ్ గౌడ్ పాల్గొన్నారు.

సుప్పని శతకం పుస్తకావిష్కరణ



బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భీమన్న సాహితీపీఠం ఆధ్వర్యంలో కోనాపూర్ గ్రామానికి చెందిన కవి సుప్పని సత్యనారాయణ రచించిన సుప్పని శతకం, సిరాసమీరం పుస్తకాలను డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ, డాక్టర్ ఓంప్రకాష్ ప్రిన్సిపల్ గంగాధర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్‌రావు, డాక్టర్ వామనమూర్తి, వెంకట్రావ్‌దీక్షిత్, సురారం శంకర్, డాక్టర్ తుకారాం, డాక్టర్ రాంభాస్కర్‌రాజు, గోశిక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ వైభవంగా రథోత్సవం

లింగంపేట: మండలంలోని అయ్యపల్లి ప్రభుస్వామి ఆలయం వద్ద సోమవారం అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహించారు. రథానికి రంగులు వేసి, మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

■ హరినామ సప్తాహం

పిట్లం: మండలంలోని చిల్లర్గి గ్రామం హనుమాన్ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నిర్వహించిన సప్తాహం కార్యక్రమం సోమవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. మహిళలు బోనాలతో ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సప్తాహం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

■ ధ్యానం చేయాలి

తాడ్వాయి: ధ్యానం చేయడంతో మనసుకు శాంతి కలుగుగుందని శ్రీరామకోటి జపలిఖిత ప్రచారకుడు కృష్ణాందస్వామి అన్నారు. మండలంలోని కాలోజీవాడిలో గలహన్మాన్ ఆలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, వెంకటి, లక్ష్మీ, సుజాత పాల్గొన్నారు.

■ సేవాలాల్ మహరాజ్‌కు పూజలు

నాగిరెడ్డిపేట: మండలంలోని ఏర్రుంటతండాలో సోమవారం సేవాలాల్ దీక్షాపరులు సేవాలాల్ మహరాజ్, జగదాంబ మాత ఆలయాల్లో పూజలు నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించారు. ఆలయం ఎదుట భోగ్‌బండార్ నిర్వహించారు.

■ శబరిమాత ఆలయం వద్ద జెండాల పంపిణీ

తాడ్వాయి: మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమం ఆవరణలో సోమవారం ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముదరాజ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ ఉగాది రోజున పెద్దమ్మ ఆలయాల వద్ద జెండాలను ఎగుర వేయాలని సూచించారు.

సంక్షిప్తం

భవన నిర్మాణానికి భూమిపూజ

నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చాయపల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ శైలజ భూమిపూజ నిర్వహించారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన

నిజాంసాగర్: మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు.

అర్హులకే ఇళ్లు కేటాయించాలి

ఎల్లారెడ్డిరూరల్: అర్హులైన వారికి మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని పలువురు ఆర్డీవో శ్రీనుకు వినతి పత్రం అందించారు. కొందరి అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విద్యాసాగర్, ప్రశాంత్‌గౌడ్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

సదాశివనగర్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మసీద్ గల్లీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.

నిరుద్యోగుల జీవితాలతో ఆటలా..

మాచారెడ్డి: తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుతోందని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు గణేష్ నాయక్ ఆరోపించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసి ప్రశ్న పత్రాలను లీకేజీ చేస్తూ ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

దోమకొండ: ఆముదాలపల్లి అంజనేయస్వామి ఆలయాభివృద్ధికి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు కొండల్‌రెడ్డి, నర్సింలు తెలిపారు.

గంగమ్మ ఆలయానికి..

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న గంగమ్మ ఆలయానికి మాజీ ఎంపీపీ తోగరి సుదర్శన్ రూ. 5 వేల విరాళాన్ని గంగపుత్ర సంఘం ప్రతినిధులకు అందజేశారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఆందోళన

కామారెడ్డి అర్బన్: ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 27, 28 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న ఆందోళనకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జి పద్మారావు పిలుపునిచ్చారు.

ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

ఎల్లారెడ్డిరూరల్: సివిల్ సప్లైస్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దశరథ్, రాములు, సాయిలు, రవి తదితరులు ఉన్నారు.

సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడి

భిక్కనూరు: మండలంలోని గుర్జకుంట గ్రామంలో సేంద్రియ వ్యవసాయం సాగుపై రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మనోరమ రమేషరెడ్డి, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు దేవిసింగ్, భూపతి పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

రామారెడ్డి: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ హెచ్చరించారు.